**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 135 | volume: 1, Issue:135 | శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రొ. అరవింద్ సుబ్రమణియన్ భేటీ



**డిసెంబర్ 12 శుక్రవారం:** భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు, ప్రసిద్ధ ఆర్థికవేత్త ప్రొ. అరవింద్ సుబ్రమణియన్ శుక్రవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఆర్థిక దిశ, అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్ అవకాశాలపై ఈ భేటీలో చర్చలు జరిగాయి. గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ స్థానం, అవకాశాలపై సుబ్రమణియన్ అభిప్రాయాలు పంచుకున్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగిన "హౌతెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025"లో పాల్గొన్న ప్రొ. అరవింద్ సుబ్రమణియన్ ఈ భేటీ సందర్భంగా సమ్మిట్‌లో సాగిన చర్చలు, ఆలోచనలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఆయన పేర్కొన్నదాని ప్రకారం, సమ్మిట్‌లో ప్రదర్శితమైన విధానాలు, దేశ□విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు తెలంగాణ రూపొందిస్తున్న వ్యూహాలు గొప్ప అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు. ప్రత్యేకంగా ఇన్నోవేషన్, హై-ఎండ్ టెక్నాలజీ, పారిశ్రామిక విస్తరణ పై రాష్ట్రం చూపుతున్న దృష్టి అభినందనీయం అని వ్యాఖ్యానించారు. 'హౌతెలంగాణ రైజింగ్ 2047 విజన్' రాష్ట్ర అభివృద్ధికి దీర్ఘకాలిక దిశానిర్దేశం చేస్తుందని సుబ్రమణియన్ అభిప్రాయపడ్డారు. ఈ విజన్‌ను సమర్థవంతంగా అమలు చేస్తే తెలంగాణ తన ఆర్థిక సామర్థ్యాన్ని రెట్టింపు చేసి, దేశంలో అత్యంత పురోగతి సాధించే రాష్ట్రాల్లో ఒకటిగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ వృద్ధి కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక రంగాల బలోపేతం కీలకమని సూచించారు.నిఈ భేటీలో తెలంగాణను జ్ఞాన□ఆధారిత ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ప్రొఫెసర్ పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక విధానాలకు కావాల్సిన సూచనలు, పరిశోధనాత్మక అవగాహనను పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ప్రధాన ఆర్థిక రంగాలతో పాటు సేవారంగం, ఇన్నోవేషన్ రంగంలో కూడా తెలంగాణకు అపార అవకాశాలు ఉన్నాయని ప్రొ. సుబ్రమణియన్ అభిప్రాయపడ్డారు.


## హుస్నాబాద్ పంచాయతీ ఫలితాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందన



**డిసెంబర్ 12** : తెలంగాణ పంచాయతీ తొలి దశ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గణనీయ విజయాన్ని సాధించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని 11 గ్రామ పంచాయతీలు, భీమదేవరపల్లి మండలంలో 15 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని ఆయన ప్రకటించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులపై ప్రజల విశ్వాసం పెరగడం వలన ఈ ఫలితాలు వచ్చాయని మంత్రి అభిప్రాయపడ్డారు. గెలిచిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గాంధీజీ ఊహించిన గ్రామాభివృద్ధి సిద్ధాంతాలే తమ ప్రభుత్వ పునాది అని అన్నారు. ప్రజల సమస్యలను ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు చేరవేయడంలో సర్పంచ్‌లు చురుకుదనంతో వ్యవహరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశ మంజూరు పూర్తైందని, రెండో దశ త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ప్రతి గ్రామానికి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు, ప్లాస్టిక్ నిషేధ కార్యక్రమాలు ఇవి గ్రామీణ ప్రజల్లో మంచి స్పందన పొందుతున్నాయని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులను మంత్రి వివరించారు. శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్ల ప్రతిపాదన సమర్పించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్, కరీంనగర్□జనగామ□అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి, 250 పడకల ఆసుపత్రి, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సర్వాయి పాపన్న కోట అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. కోడ్ ముగిసిన వెంటనే గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరులో ఆలస్యం ఉండదని ఆయన హామీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తయితే మొత్తం ప్రాంతానికి నీటి భద్రత లభిస్తుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు పంచాయతీ రాజ్ విభాగం ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి యాక్షన్ ప్లాన్‌పై ప్రత్యేక శిక్షణలు ఇవ్వనున్నట్లు మంత్రి ప్రకటించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 పంచాయతీలలో 16 ఏకగ్రీవ విజయాలు రావడం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రానున్న దశల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి, అప్పుడు నియోజకవర్గంలో అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ అమ్‌స్టర్‌డామ్ మధ్య

# కెఎల్‌ఎం సేవలు పెంపు



**హైదరాబాద్, 12 డిసెంబర్** : హైదరాబాద్ నుంచి అమ్‌స్టర్‌డామ్‌కు ప్రయాణించే వారికి శుభవార్త. ప్రముఖ అంతర్జాతీయ విమానయాన సంస్థ కె ఎల్ ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ ఈ రూట్‌పై సర్వీసులను మూడు సార్ల నుండి నాలుగు సార్లకు పెంచింది. 2026 జనవరి నుండి మార్చి వరకు శీతాకాల గరిష్ట డిమాండ్ సమయంలో కొత్త షెడ్యూల్ అమల్లోకి రానుంది. హైదరాబాద్‌లో పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య, అంతర్జాతీయ ప్రయాణ అవసరాలు ఈ నిర్ణయానికి కారణమని సంస్థ తెలిపింది.నిసాప్తాహిక నాలుగు సర్వీసుల్లో రెండు రోజులు బోయింగ్ 787 9 మోడల్‌తో, మరో రెండు రోజులు బోయింగ్ 777 200 విమానాలతో ప్రయాణాలు నిర్వహించనున్నారు. సోమవారం, బుధవారం 787 9 రవాణా శుక్రవారం, శనివారం 777 200జు= విమానాలు ప్రయాణికులను తరలిస్తాయి. ఈ రెండు రకాల విమానాల వినియోగం సీట్ల సంఖ్యను పెంచడంతో పాటు కార్గో రవాణా సామర్థ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని కె ఎల్ ఎం పేర్కొంది.నిహైదరాబాదు భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న మార్కెట్‌గా నిలుస్తోందని, కొత్త సర్వీసుతో యూరప్, ఉత్తర అమెరికా సహా పలు దూర ప్రాంతాలకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుందని సంస్థ భావిస్తోంది. అమ్‌స్టర్‌డామ్ ద్వారా వివిధ ఖండాలకు సులభ అనుసంధానం లభించడం ప్రయాణికులకు ప్రత్యేక ప్రయోజనంగా మారనుంది. వ్యాపారం, పర్యటన రెండింటికీ ఇది అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.నిఈ విస్తరణతో శీతాకాలంలో పెరిగే ప్రయాణ అవసరాలు నెరవేర్చడమే కాకుండా, హైదరాబాద్‌ను అంతర్జాతీయ విమానయాన కేంద్రంగా మరింత బలపరిచే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ప్రయాణికులకు మరిన్ని ఎంపికలు, మెరుగైన సమయాలు, విస్తృతమైన గ్లోబల్ కనెక్టివిటీ లభించడం హైదరాబాద్ స్థాయిని ప్రపంచ విమానయాన రంగంలో మరింతగా పెంచనుంది.

## మేడారం దేవాలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని

# మంత్రి మండలి ఆదేశాలు


**మేడారం, 12 డిసెంబర్** : మేడారం సమ్మక్క సారక్కలను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. అనంతరం మేడారం దేవాలయ



అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మంత్రి పొంగులేటి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కలిసి అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నిశుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండల పరిధిలో ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ పనులను మంత్రులు పరిశీలించారు. పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలు, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్, రాతి స్తంభాల స్థాపన వంటి కీలక కార్యక్రమాల పురోగతిపై సమాచారం తీసుకున్నారు. అదేవిధంగా జంపన్న వాగు వద్ద జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించి సూచనలు జారీ చేశారు.నిమంత్రులు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. వేగం పెంచి, నిర్ణీత సమయానికి పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, గుత్తేదారులకు ఆదేశాలు ఇచ్చారు. రాబోయే మేడారం జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో అన్ని పనులు సమయానికి సిద్ధం కావాల్సిన అవసరాన్ని వారు గుర్తు చేశారు.నిఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజారులు, ఆర్అండ్‌బి ఇంజినీరింగ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.నిమేడారం జాతరకు ముందు అభివృద్ధి పనులు పూర్తి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు తెలిపారు.

## మహిళల సాధికారతపై

### తెలంగాణ పోలీసులు కొత్త సందేశం




**హైదరాబాద్, 12 డిసెంబర్:** మహిళల భద్రత, గౌరవం, స్వతంత్రత కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ పోలీసులు విడుదల చేసిన తాజా ప్రచార పోస్టర్ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. "పోషించు బోధించు భరోసా ఇవ్వు" అనే మూడు మాటలతో మహిళల సాధికారత పట్ల స్పష్టమైన దృక్పథాన్ని ఈ సందేశం ప్రజలకు చేరవేస్తోంది.నిపోస్టర్‌లోని బొమ్మల్లో స్వేచ్ఛగా నడుస్తున్న మహిళను రక్షణాత్మకంగా కప్పిన చేతుల రూపం సమాజం మొత్తం మహిళలకు భరోసాగా నిలవాలనే సంకేతాన్ని ఇస్తోంది. ప్రతి ఇంటి నుంచి ప్రతి వీధి వరకు మహిళలు భయపడకుండా నడవడానికి అనువుగా ఉండే వాతావరణం సృష్టించాల్సిన అవసరాన్ని ఇది గుర్తుచేస్తుంది.నిరాష్ట్రంలో మహిళల భద్రతకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు, వేగవంతమైన స్పందన వ్యవస్థలు, అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలు ఇటీవలి కాలంలో మంచి ఫలితాలు అందిస్తున్నాయి. ఈ ప్రచార సందేశం ద్వారా మహిళలకు భరోసా, సమాజానికి బాధ్యత, పోలీసులకు కర్తవ్యస్ఫూర్తి అన్న మూడు కోణాల్లో స్పష్టమైన దిశానిర్దేశం కనిపిస్తోంది. భద్రత, గౌరవం, స్వేచ్ఛ మహిళల హక్కులని, వాటిని కాపాడటం సమాజం మొత్తం బాధ్యతగా తెలంగాణ పోలీసులు మరొకసారి తెలియజేశారు.

## ఇకపై టికెట్ రేట్లు పెంపు లేదు



**హైదరాబాద్, 12 డిసెంబర్** :తెలంగాణ రాష్ట్రంలో ఇకపై సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. 'అఖండ2' మూవీ టికెట్ ధరల పెంపు వివాదం నేపథ్యంగా చేసిన ఈ వ్యాఖ్యలు సినీ రంగంలో విశేష చర్చనీయాంశంగా మారాయి. భవిష్యత్తులో టికెట్ ధరలు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని మంత్రి స్పష్టంగా తెలిపారు.నితమ ప్రభుత్వం పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వం అని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయాలు తీసుకోవడం తమ తొలి ధ్యేయమని కోమటిరెడ్డి పేర్కొన్నారు. హీరోలకు వందల కోట్ల వేతనాలు ఇచ్చి, ఆ భారాన్ని టికెట్ ధరల రూపంలో ప్రజల మీద మోపడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూసే అవకాశాన్ని కోల్పోవడం ప్రభుత్వం సహించదని తెలిపారు. అయితే, డివిజనల్ బెంచ్ ఆ ఉత్తర్వులను కొట్టివేయడం ద్వారా పెరిగిన టికెట్ ధరలు తిరిగి అమల్లోకి వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భవిష్యత్ విధానంపై స్పష్టత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమ దృష్టిని ఆకర్షించాయి.

## హంసిని ధార్మిక స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్....

**వేములవాడ డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా: హంసిని మరియు ధార్మిక స్కూల్‌లలో నేడు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ సందడి సందడిగా కొనసాగింది. చిన్నారులు



వినూత్న ఆలోచనలతో దాదాపు 200 ప్రాజెక్టులు తయారు చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి స్టాల్ వద్ద విద్యార్థుల ఉత్సాహం, శోధనా తపన స్పష్టంగా కనిపించింది. సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ విద్యార్థులు రూపొందించిన మోడళ్లను ఆసక్తిగా పరిశీలించారు. వారిలో ఉన్న సృజనాత్మకతను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించడం ఈ సైన్స్ ఫెయిర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లల ప్రతిభను ప్రత్యక్షంగా చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్టీవో రామ్మూర్తి

**-సమస్యాత్మక గ్రామాల్లో ఏర్పాట్లపై సమీక్ష...**

**బెజ్జంకి, డిసెంబర్ 12( మన వార్త రిపోర్టర్ )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఆయా గ్రామాల్లో రెండవ విడత స్థానిక



ఎన్నికలలో భాగంగా సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన బెజ్జంకి, గుండారం, బేగంపేట, వడ్లూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను హుస్నాబాద్ ఆర్టీఓ రామ్మూర్తి, బెజ్జంకి తహసిల్దార్ శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి,ఎన్నికల సిబ్బందికి కావలసిన మౌలిక వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకొనీ ఎన్నికల అధికారులకు,సిబ్బందికి తగు సూచనలు చేశారు.నినినిచిన్నారులతో ముచ్చట్టించినిఆర్టీవో రామ్మూర్తినిని పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా గుండారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించిన హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి విద్యార్థులతో మాట్లాడి,మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకొని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,మెనూ తప్పకుండ పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## ప్రజాసేవ కై తల్లిని సర్పంచ్ గా గెలిపించుకున్న తనయుడు

**-డా.కోట రాంబాబు కృషి...**

**మధిర డిసెంబర్12( మన వార్త):**పేదరికపు కష్టాలను కడుపులో దాచుకుని కన్నబిడ్డలను ప్రయోజకులను చేసేందుకు ఆ తల్లి పడిన తపన త్యాగం ఎనలేనిది...





పిల్లలను కష్టాల కడలిలోనే పెంచినా ఎదుగుతూ ఎదుటివారికి సహాయం చేయాలని తల్లిగా చూపిన మార్గపు బాట తన కొడుకులు గా ఉన్న కోట రమేష్, డా.కోట రాంబాబు లకు మార్గ నిర్దేశకాలను చూపింది. వైద్యునిగా సేవచేస్తూనే ప్రజా ప్రతినిధిగా ఈ ప్రాంత ప్రజలకు కృషి చేయాలన్న తలంపుతో రాజకీయాలలో అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకునిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరునిగా,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచనల అడుగులతో నియోజకవర్గ ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఆశయాలను సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించడంలో తనదైన పాత్ర నిర్వహిస్తున్న డాక్టర్ కోటా రాంబాబు ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అంది వచ్చిన రిజర్వేషన్ ఆసరా తీసుకొని తన గ్రామానికి తన కుటుంబం ద్వారా సేవ చేయాలన్న ఆలోచనకు ప్రత్యక్షంగా తల్లి రుణం తీర్చుకునేందుకు మీనవోలు గ్రామంలో సర్పంచ్ పదవికి తల్లిని నామినేషన్ వేయించి ఆమె గెలుపుకు కృషిచేసారు. ఈయన కు తోడుగా సోదరుడు కోట రమేష్ కూడా పాలుపంచుకోవడం గుర్తించాల్సిన విషయం. ప్రజాసేవలో తమ వంతు పాత్ర నిర్వహించాలనుకున్న తనయులకు సర్పంచ్ గా ప్రజా ప్రతినిధిగా తల్లి ద్వారా తమ ఆలోచన ఆశయాలకు కార్యరూపం తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు. తమ తల్లి గెలుపుకు అన్ని విధాలుగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ మీనవోలు ప్రజల సంక్షేమానికి గ్రామం అభివృద్ధికి నిస్వార్థంగా ప్రజల నమ్మకానికి భరోసా ఇస్తూ కృషి చేస్తామని పేర్కొనడం తల్లి కన్నమ్మ తనయులుగా వారి నిబద్ధతకు నిదర్శనం.

## అల్వాల్ డివిజన్‌లో రూ.52 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమాలు ప్రారంభం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, డిసెంబర్ 12 మన వార్త:**అల్వాల్ డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యకలాపాలు వేగవంతం అవుతున్నాయి. శుక్రవారం స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి దాదాపు రూ. 52




లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్‌కు శంకుస్థాపన కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ. నిఎగ్జిక్యూటివ్ కాలనీలో రూ. 22 లక్షల వ్యయంతో కొత్త తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించాం. గత కొంతకాలంగా ప్రాంతంలో తాగునీటి ఒత్తిడి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ కొత్త పైప్‌లైన్ ద్వారా ఆ సమస్యలు పూర్తిగా తగ్గుతాయి అని వివరించారు. సాయి నగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం అదేవిధంగా, సాయి నగర్ కాలనీలో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ఇంతకు ముందు ఇక్కడ ఉన్న బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని, వర్షాలు పడితే మరో సమస్యగా మారేది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు సీసీ రోడ్డు వేయడంతో రోజూ ఈ దారిలో ప్రయాణించే ప్రజలకు భారీగా సౌకర్యం కలుగుతుంది అన్నారు. మిగిలిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ అల్వాల్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న మరికొన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. నిప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మా బాధ్యత. మిగిలిన పనులు కూడా త్వరలో అంచనా ప్రకారం పూర్తి చేస్తాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శోభన్ బాబు, శరణ్ గిరి, వీణ, రాపర్తి చంద్రశేఖర్, రాజేందర్, ప్రేమ్ తదితరులు పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు. అల్వాల్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్న తరుణంలో, తాజా శంకుస్థాపనలతో స్థానిక ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

## అల్వాల్ సర్కిల్‌లో 195 కానాజిగూడ డివిజన్ పేరుమార్పు డిమాండ్ – సుభాష్ నగర్ పేరును పునరుద్ధరించాలంటూ ప్రజల వినతి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, డిసెంబర్ 12 మన వార్త:** అల్వాల్ సర్కిల్ జిహెచ్ఎంసి పరిధిలోని 195 కానాజిగూడ డివిజన్ పేరును తిరిగి "సుభాష్ నగర్ డివిజన్"గా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజలు, సంఘాల ప్రతినిధులు, అన్ని పార్టీ నాయకులు శుక్రవారం పెద్ద ఎత్తున ఒకటయ్యారు. అల్వాల్ మున్సిపల్



కార్యాలయం ఎదుట జరిగిన సమావేశంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వెల్లడించారు. తరువాత, ఈ డిమాండ్‌ను అధికారికంగా నమోదు చేయడానికి జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో కానాజిగూడ డివిజన్‌కు ఉన్న చారిత్రక నేపథ్యాన్ని,అసలైన పేరును, ప్రజాస్వామ్య దృక్పథాన్ని వివరించారు. చారిత్రకంగా 'సుభాష్ నగర్ దొడ్డి విల్లేజ్' పేరు మార్పుతో ప్రారంభమైన గందరగోళం వినతి పత్రంలో పేర్కొన్న ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి 193 వెంకటాపురం, 194 భుదేవి నగర్, 195 కానాజిగూడ ఈ ప్రాంతాలు ఎన్నో ఏళ్లుగా 135 వెంకటాపురం డివిజన్ పరిధిలో ఉన్నాయి. కానాజిగూడ ప్రాంతం గతంలో అధికారికంగా సుభాష్ నగర్ దొడ్డి విల్లేజ్, అల్వాల్ గా ప్రసిద్ధి చెందింది. జిహెచ్ఎంసి కార్పొరేషన్ పరిమితులు మారిన తరువాత, ఈ ప్రాంతపు అసలు పేరు మారి 'కానాజిగూడ'గా పేర్కొనబడటంతో స్థానికులకు గందరగోళం ఏర్పడిందని ప్రజలు పేర్కొన్నారు. ప్రజలు, నాయకులు పేర్కొంటూ ఇప్పటికీ ప్రజలందరూ మా ప్రాంతాన్ని సుభాష్ నగర్ గానే పిలుస్తున్నారు. కానాజిగూడ అనే పేరు అధికారిక పత్రాల్లో మాత్రమే ఉండటం వల్ల చిరునామా ధృవీకరణ, పన్నుల చెల్లింపు, ప్రభుత్వ పథకాల లబ్ధిలో సమస్యలు ఎదురవుతున్నాయి. అందుకే అధికారికంగా కూడా 'సుభాష్ నగర్ డివిజన్' పేరును పునరుద్ధరించాలి అని విజ్ఞప్తి చేశారు. సుభాష్ నగర్ డివిజన్ పేరుకు ప్రజల మద్దతు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న స్థానిక నాయకులు, కాలనీవాసులునికృష్ణ గౌడ్,వీనస్ మేరీ, రమేష్, దేవేందర్, నరేందర్ రెడ్డి, సంజీవ్, ఓంప్రకాష్ గౌడ్, సంతోష్ గౌడ్, నరేష్,కేబుల్ శేఖర్ తదితరులు. నివీరు అందరూ ఏకగ్రీవంగా సర్కిల్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు. అధికారులకు వినతిపత్రం ప్రజల అభ్యర్థనకు స్పందననిసమర్పించిన వినతిపత్రంలో ప్రజలు స్పష్టంగా కోరిన అంశంని"195 కానాజిగూడ డివిజన్‌ను తిరిగి 195 సుభాష్ నగర్ డివిజన్‌గా పునరుద్ధరించాలి. ప్రాంతపు సాంస్కృతిక, చారిత్రక, ప్రశాసకీయ పరిచయాన్ని ప్రతిబింబిస్తుంది. దశాబ్దాలుగా స్థానికులు ఉపయోగిస్తున్న పేరుతో పూర్తిగా సరిసమానంగా ఉంటుంది. జిహెచ్ఎంసి పరిధిలో గందరగోళం నివారిస్తుంది. డిప్యూటీ కమిషనర్ వినతిపత్రాన్ని స్వీకరించి, అవసరమైన ప్రక్రియలు ప్రారంభించబడతాయని ప్రజలకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ప్రాంత ప్రజల ఆశలు సంభావ్యంగా పేరు మార్పు అమలు అయితే ప్రాంతానికి స్పష్టమైన గుర్తింపు లభిస్తుంది,చిరునామా సంబంధిత సమస్యలు తగ్గుతాయి,స్థానికుల ఎన్నో ఏళ్ల డిమాండ్ నెరవేరుతుంది మొత్తం మీద, కానాజిగూడ డివిజన్ పేరుమార్పు ప్రశ్న ఇప్పుడు అల్వాల్ సర్కిల్‌లో ప్రధాన చర్చాంశంగా మారింది. ప్రజల ఏకగ్రీవ అభిప్రాయంతో జిహెచ్ఎంసి త్వరిత నిర్ణయం తీసుకుంటుంది అనే నమ్మకం నెలకొంది.

## కౌకూర్ మల్లికార్జున్ నగర్‌కు కొత్త దారులు– మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విజన్‌తో అప్రోచ్ రోడ్ నిర్మాణం పూర్తి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, డిసెంబర్ 12 మన వార్త :**అల్వాల్ సర్కిల్‌నికౌకూర్ ప్రాంత ప్రజలు ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న కీలకమైన మల్లికార్జున్ నగర్ భారత్ నగర్ కౌకూర్ మెయిన్ రోడ్‌ను కలుపుతున్న అప్రోచ్ రోడ్



నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. ఈ ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమం మాజీ మ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దూరదృష్టితో, నాయకత్వంతో సాధ్యమైనట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ కొత్త అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తవడంతో మల్లికార్జున్ నగర్, భారత్ నగర్, కౌకూర్, పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కాగా, అత్యవసర సేవలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, రోజువారీ ప్రయాణాలు ఎంతో సౌకర్యవంతంగా మారనున్నాయి. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని స్పందించిన హనుమంతరావు ప్రాంత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తూ, ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకొనే నాయకుడిగా పేరున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కృషి కారణంగానే ఈ రోడ్డు నిర్మాణం వేగవంతమై పూర్తి అయ్యిందని నివాసితులు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ ఈ రోడ్డు మా కాలనీలకు ఎంతో అవసరం. సంవత్సరాలుగా ఉన్న సమస్య ఇప్పుడు పరిష్కారమైంది. ప్రజల కోసం నిలబడి పనులు చేయడంలో హనుమంతరావు అన్నగారి పాత్ర అమోఘం అని హర్షం వ్యక్తం చేశారు. 133వ డివిజన్ కార్పొరేటర్ జితేందర్‌నాథ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు ఈ పనులు విజయవంతంగా పూర్తికావడంలో కీలక భూమిక పోషించిన 133వ డివిజన్ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ సేవలను కూడా ప్రజలు ప్రత్యేకంగా గుర్తించారు. నిపనుల పర్యవేక్షణ, సంబంధిత శాఖలతో సమన్వయం, పనుల వేగవంతత ఇవన్నీ ఆయన కృషితో సాధ్యమయ్యాయని నివాసితులు పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త నుండి నివాసితుల తరఫున కృతజ్ఞతలు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు సోషల్ యాక్టివిస్ట్ తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ. కౌకూర్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కి, అలాగే పనుల అమలులో ముందుండి సహకరించిన కార్పొరేటర్ జితేందర్‌నాథ్ కి ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి ఈ రోడ్డు పూర్తి కావడంతో కాలనీల మధ్య కనెక్టివిటీ మెరుగుపడుతుందని,నిఆస్తి విలువలు పెరుగుతాయని, రాబోయే అభివృద్ధి పనులకు మార్గం సుగమమవుతుందనినిప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిఅల్వాల్ సర్కిల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ అప్రోచ్ రోడ్ పూర్తి కావడం స్థానికులకు ఎంతో ఉపశమనాన్ని కలిగించింది.

## కోట వెంకటకృష్ణ ఆధ్వర్యంలో దెందుకూరు గ్రామం నుండి జమలాపురం వరకు మహా పాదయాత్ర



**మధిర డిసెంబర్12( మన వార్త):**దెందుకూరు గ్రామం లో సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ గెలిస్తే చిన్న తిరుపతి గా వెలుగొందిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కు పాదయాత్రగా చేరుకుని మొక్కు చెల్లించాలని అనుకున్నారు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తో దెందుకూరు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగిడిపల్లి శ్రీనివాసరావు గెలుపొందారు ఆ క్రమంలో మహా పాదయాత్ర చేస్తున్నామని కోట వెంకటకృష్ణ గారు కోట వెంకటకృష్ణ తెలియజేశారు.

## గుగ్గిళ్ల గ్రామ మాజీ సర్పంచ్ నాగభూషణం కుటుంబానికి పరామర్శ



**-సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు...**

**బెజ్జంకి,డిసెంబర్ 12,( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామ మాజీ సర్పంచ్ విశ్వోజు నాగభూషణం గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఈరోజు సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు పరామర్శించి దశ దినకర్మ కీ హాజరై నాగభూషణం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భారత మాజీ ప్రధాని పీ.వీ నరసింహారావు ప్రధాని గా ఉన్నా సమయంలో గుగ్గిళ్ల గ్రామానికి సర్పంచ్ సేవలు అందించి మంచి మానవత్వానికి నిదర్శనంగా నిలిచారని వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వోజు రంజిత్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఆర్థిక సాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుభావండ్ల మధు



**కల్వకుర్తి డిసెంబర్ 12 మనవార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన నల్లాల నకీనా బాల్ రాజ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఇట్టి విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భావండ్ల మధు వెంటనే స్పందించి తమ వంతు సహాయంగా నల్లాల నాకిల్లా బాలరాజ్ కుటుంబానికి యువ జ్యోతి యువజన సంఘం సభ్యులు. రియల్ ఎస్టేట్ అధ్యక్షులు బండారి శ్రీనివాసులు. ఆంజనేయులు గౌడ్. ఆనంద్. రాజేష్. వంశీ యాదవ్. అనిల్ గౌడ్. రమేష్ యాదవ్.రవి. గాంధీ. మహేష్. రమేష్. గణేష్. హరికృష్ణ ఇట్టి సభ్యులు నల్లల బాలరాజు ఇంటికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భావండ్ల మధు ఇచ్చిన 5000 రూపాయలను మృతుని కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భావండ్ల మధు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రానగర్ కాలనీ యువ జ్యోతి యువజన సంఘం సభ్యులు ఇంద్రానగర్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు

## పాములపర్తి 10వ వార్డు మెంబెర్ గా గెలిచిన కొండనోళ్ళ లక్ష్మీ-రాములు



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 12, ( మన వార్త ప్రతినిధి )**మార్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో బీఎస్పీ బలపరిచిన కొండనోళ్ళ లక్ష్మీ-రాములు, 10 వ వార్డు మెంబెర్ గా అధిక మెజార్టీ తో గెలిచారు. తమ మీద నమ్మకం తో, అధిక మెజారిటీ గెలిపించిన, 10 వ వార్డు సభ్యులకు పాములపర్తి గ్రామ ఓటరు మహాశయా ప్రజలందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు ఆ కుటుంబ సభ్యులు తెలియజేసారు. అనంతరం ఈ గెలుపును బాబాసాహెబ్ అంబేద్కర్,కి అంకితం చేస్తూ ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అదే విదంగా గ్రామ అభివృద్ధి లో తమ వంతు పాత్ర వహిస్తామని తెలిపారు.

# మధిర మండలంలో కాంగ్రెస్ హవా

**మధిర,డిసెంబర్ 12(మన వార్త):**మధిర మండల వ్యాప్తంగా సర్పంచ్ ల ఎన్నిక కోసం గురువారం రసవత్తర పోరు జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ,బీఆర్ఎస్ పార్టీల నడుమ తగ్గ పోరు కొనసాగింది. సర్పంచ్ స్థానాలు,వార్డ్ స్థానాల్లో కాంగ్రెస్ ముందంజలో ఉంది. కాంగ్రెస్ పార్టీకి తగ్గ పోటీని ఇస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. మధిర మండలంలో 27 గ్రామపంచాయతీలో ఉండగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు దేశినేని పాలెం సోమా అనురాధ, వెంకటాపురం వరుచూరి హరినాథ్,బయ్యారం చిలక బోయిన కళ్యాణ్ చక్రవర్తి, మాటూరుపేట చిలువేరు పూర్ణమ్మ,మునగాల కృష్ణాపురం భూక్య నాగేశ్వరరావు,తొండల గోపవరం షేక్ ఖన్నా సాహెబ్, నక్కలగరుబు (బుచ్చిరెడ్డిపాలెం)నిసంపసాల రామకృష్ణ,ఖాజీపురంనిషేక్ ఆయేషా సుల్తానా, నిధానపురం వెంపటి రత్నకుమారి,చిలుకూరు కుక్కమళ్ళ సునీల్ కుమార్, ఖమ్మంపాడు బట్ట అంజన్ బాబు,రామచంద్రాపురం మేదరమెట్ల లీల,దెందుకూరు పగిడిపల్లి శ్రీనివాసరావు, సిరిపురం దుంప పద్మ, నాగవరప్పాడు భీమనబోయిన ఈశ్వరమ్మ సర్పంచులుగా కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా,మరో రెండు పంచాయతీలు కాంగ్రెస్ కి ఏకగ్రీవం అయ్యాయి ఒకటి సిద్ధినేనిగూడెం వేల్పుల వెంకటరావమ్మ ఎన్నిక కాగా, రెండు సైదెల్లిపురం నెల్లూరు ధనలక్ష్మి ఏకగ్రీవ అయ్యారు. అల్లినాగరం సర్పంచ్ స్థానాన్ని టిడిపి ఆవుల కృష్ణ కుమారి గెలుచుకున్నారు,ఇల్లూరు సర్పంచ్ స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి చేకూరి ఆదిలక్ష్మి విజయం సాధించారు. బిఆర్ఎస్ మహదేవపురం వాసిరెడ్డి నాగేశ్వరరావు,వంగవీడు దొండపాటి నాగమణి, జాలిముడి శీలం కోటేశ్వరి,రొంపిమళ్ళనిబాజినేని మల్లేశ్వరి, రాయపట్నం కంచం గోపి, ఆత్కూర్ కంభంపాటి స్వాతి,మల్లారం సర్పంచ్ స్థానంలో సిపిఎం అభ్యర్థి మందడపు విజయలక్ష్మి విజయం సాధించారు.



## పాములపర్తి 3వ వార్డు మెంబెర్ గా గెలిచిన కొండని లక్ష్మీ-కర్ణాకర్



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 12, ( మన వార్త ప్రతినిధి )**మార్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో బి.ఆర్.ఎస్. బలపరిచిన కొండని లక్ష్మీ-కర్ణాకర్ 3 వ వార్డు మెంబెర్ గా అధిక మెజార్టీ తో గెలిచారు. తమ మీద నమ్మకం తో, అధిక మెజారిటీ తో గెలిపించిన 3వ వార్డు సభ్యులకు పాములపర్తి గ్రామ ఓటరు మహాశయా ప్రజలందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు ఆ కుటుంబ సభ్యులు తెలియజేసారు. తమకు ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని గ్రామస్థులకు సేవ చేస్తామని తెలియజేశారు.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం


**- కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి...**

**మధిర డిసెంబర్12( మన వార్త ):**రెండో విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించామని పేర్కొన్నారు. ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని.. 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందన్నారు. మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని. కలెక్టర్ తెలిపారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు 2023 బ్యాలెట్ బాక్సులు, 1831 పోలింగ్ అధికారులు, 2346 మంది సహాయ పోలింగ్ అధికారులను సిద్ధం చేశామని అన్నారు. రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. పటిష్ట బందోబస్తు చేపట్టామనీ, రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారన్నారు. ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొడుముంజ ఉప సర్పంచ్ వేముల నాగరాజ్,మాజీ సర్పంచ్ పెద్ది నవీన్

**-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....**



వేములవాడ డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి )రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో నూతంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వేముల నాగరాజ్,మాజీ సర్పంచ్ పెద్ది నవీన్ లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెన్ పార్టీలోకి ఆహ్వానించారు..నినూతనంగా ఎన్నికైన కొడుముంజ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు..

# ప్రజా సేవే నా సేవ;మారవేణి దివ్య-శ్రీశైలం...



**-దాచారం గ్రామం 5వ వార్డు మెంబర్ గా నన్ను ఆశీర్వదించండి...**

**-గౌను గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామంలోని 5వ వార్డు కోసం గ్రామపంచాయతీ సభ్యుడి స్థానానికి బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి మారవేణి దివ్య-శ్రీశైలం శుక్రవారం ప్రచారం ప్రారంభించారు. ప్రచారంలో ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు,ఇల్లంతకుంట బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు కొలనూరు ముత్తక్క, గ్రామంలోని బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని దివ్య-శ్రీశైలం తో 5వ వార్డులో ఇంటింటికి వెళ్లి,స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా మాట్లాడుతూ,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,ప్రతి సమస్య తన బాధ్యతగా తీసుకునే వ్యక్తి మారవేణి దివ్య శ్రీశైలం ను ఆశీర్వదించి,గౌను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఓటర్ మహనీయులను కోరారు. దాచారం 5వ వార్డును అభివృద్ధి చేస్తాడని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని బిజెపి నాయకులు,గ్రామ ప్రజలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ పాలకవర్గాలను సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్...



**వేములవాడ డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి)**స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో విజయం సాధించిన పలు గ్రామాల సర్పంచులు,పాలక వర్గం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు..నిఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నూతంగా గెలుపొందిన సర్పంచులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం వారిని విప్ సన్మానించారుడ

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి...

**- గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి...**

**చిన్న శంకరంపేట డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి)** ఈనెల 14వ తేదీన నిర్వహించే రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేడు ఎన్నికల ప్రచారంలో చివరి రోజు అయినందున చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ అభ్యర్థి పుల్లారావు ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు, గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ఉంగరం గుర్తుపై ఓటేసి సర్పంచ్ గా పుల్లారావును గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు, ఈ సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని ఆయన తెలిపారు, కొరివిపల్లి గ్రామంలో పుల్లారావును సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.




## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి ముత్యాల దివ్య మహేష్..

**గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం - ముత్యాల దివ్య, మహేష్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 12, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల్ కాసులబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల దివ్య,మహేష్ పోటీలో ఉన్నారు. శుక్రవారం నాడు కాసులబాద్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల దివ్య, మహేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ వాలీబాల్ గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు వాలీబాల్ గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.



# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):**ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రజలకు వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించి ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి)**జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, ఎస్ అనిత, ప్రోగ్రాం అధికారి డా, సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, డిసెంబర్ 21వ తేదీ నుండి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎఐ కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 60 సంవత్సరాల పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్ఐవి ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డిపిఓ ప్రశాంతి లు పాల్గొన్నారు.



## ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో డిసెంబర్ 14వ తేదీన జరగనున్న రెండవ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండవ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రెండవ విడతలో భాగంగా డిసెంబర్ 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, డిసెంబర్ 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మైనంపల్లి...

**నిజాంపేట డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలలో అభివృద్ధికి సాధ్యమవుతుందని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నిజాంపేట మండల కేంద్రంతో పాటు కల్వకుంట, గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారంలో మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనకు డప్పు చప్పులు, బోనాలు, మంగళ హారతుల, మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక గ్రామ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నిజాంపేటలో పంజా మహేందర్, కల్వకుంటలో రంగా రాజాకిషన్, ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడమే పని పెట్టుకున్నారని అరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి సహకరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట సర్పంచ్ అభ్యర్థి పంజా మహేందర్, కల్వకుంట సర్పంచ్ అభ్యర్థి రంగా రాజాకిషన్ తోపాటు టిపిసిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాతారావు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బజ్జీలు మీకోసం ఓటు నాకోసం...

**–వినూత్న ప్రచారం చేపట్టిన ఎన్ఆర్ఐ చంద్రశేఖర్...**

**చిన్న శంకరంపేట డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం నేడు చివరి రోజు అయినందున ప్రచారం హోరాహోరీగా కొనసాగింది, ఎన్నారై చంద్రశేఖర్ గెలుపు కోసం ఆయన సతీమణి నేత్ర ప్రచార ర్యాలీలో పాల్గొని ఉంగరం గుర్తుకు ఓటేసి తన భర్త చంద్రశేఖర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు, చిన్న శంకరంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నారై చంద్రశేఖర్ బరిలో ఉన్నారు తన ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు, చివరి రోజైన నేడు ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా హోటల్లో బజ్జీలు వేస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలంటూ తనదైన శైలిలో వినూత్నంగా ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసమే రావడం జరిగిందని లక్షల్లో వేతనం ఉన్న గ్రామానికి సేవ చేయడం కోసమే సర్పంచ్ ఎన్నికల్లో బరిలో ఉండడం జరిగిందని ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు, సర్పంచ్గా గెలవగానే యువత మహిళల కోసం కార్యక్రమాలను చేపట్టి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు, విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు సేవ చేసుకుంటాను అని అన్నారు. నామినేషన్ వేసే సమయంలో తనకు సంబంధించిన ఆస్తులు వివరాలను ప్రకటించడం జరిగిందని ఐదు సంవత్సరాల తర్వాత కూడా ఒక్క గుంట భూమి పెరిగిన ఆస్తి పెరిగిన అది గ్రామానికి చెందుతుందని ఆయన అన్నారు,



## ఒక్క అవకాశం ఇవ్వండి-మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

**–గుగ్గిళ్ల గ్రామ 4వ వార్డు అభ్యర్థి పోతూ భూలక్ష్మి– శ్రీనివాస్...**

**బెజ్జంకి,డిసెంబర్ 12, (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా మండలంలోని గుగ్గిళ్ల గ్రామ పంచాయితీ 4 వ వార్డు సభ్యులుగా పోతు భూలక్ష్మి– శ్రీనివాస్ శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతు భూలక్ష్మి మాట్లాడుతూ వార్డు ప్రజలు స్టూల్ గుర్తు పై మీ యొక్క అమూల్యమైన ఓటు వేయాలని,మన వార్డు అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని, మీరు ఆశీర్వాదం,అవకాశం ఇస్తే మన వార్డు నీటి సమస్యలు, వీధి లైట్లు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాలు అర్హులైన అందరికీ అందేలా చూస్తానని నాకు ఒక్క అవకాశం ఇచ్చి అమూల్యమైన ఓటు స్టూల్ గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.




## పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..

**– నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్...**

**జమ్మికుంట, డిసెంబర్ 12( మన వార్త ప్రతినిధి):**పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని,గెలిచినా,ఓడినా ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రదీప్–మమత తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనీ,భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాగారం గ్రామంలోనీ అంజన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన,అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఎన్నిక ప్రచారం అయినా ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నామని,హుజూరాబాద్ నియోజకవర్గానికి ఈశాన్యాంగా ఉన్న ఈ ప్రాంతం,ఇక్కడి ఆంజనేయ స్వామి అత్యంత మహిమ కలిగినదని,స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల,గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.



## పోలీస్ కమీషనర్ తో ఫోన్ ఇన్' కార్యక్రమం ఈ వారం నిర్వహించబడుట లేదు..

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 12, ( మన వార్త ప్రతినిధి )**సామాన్య ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి శనివారం నిర్వహించే,పోలీస్ కమీషనర్ తో ఫోన్ ఇన్' కార్యక్రమం ఈ వారం నిర్వహించబడుట లేదు. నినిరాష్ట్రంలో జరుగుతున్న రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా, ఈ వారం (తేదీ: 13 డిసెంబర్, 2025) కార్యక్రమం రద్దు చేయబడింది. నిప్రజలు ఈ పరిస్థితులను అర్థం చేసుకొని సహకరించగలరు. నినితదుపరి 'ఫోన్ ఇన్' కార్యక్రమం తేదీ: 20 డిసెంబర్, 2025, శనివారం యథావిధిగా నిర్వహించబడుతుంది.



## ఎన్నికల శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్సై సిరిసిల్ల అశోక్

**సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సి ఆర్ పి సి) విధింపు....**

**–అల్లర్లు చేస్తే లక్ష జరిమానా ఆరు నెలల జైలు..**

**ఇల్లంతకుంట డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి);**స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు ఎవ్వరూ పాల్పడవద్దని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు రెండవ విడతల తేదీ ఈనెల 14- 12- 2025 ( ఆదివారం) రోజున నిర్వహించబడుతున్నది. కావున దానికోసం ప్రచారాలు తేదీ:12-12 - 2025 ( శుక్రవారం) సాయంత్రం 05.00 గంటలకు ముగుస్తున్నవి. సాయంత్రం 05.00 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రచారాలు చేయరాదు,ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినచో వారిపైన ఎన్నికల నిబంధన ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు,వారి అనుచరులు, మద్దతుదారులు ఎవరైనా ఓటర్లను డబ్బులు,మద్యం,బహుమతులు,వివిధ రూపేనా ప్రలోభ పెట్టడం కాని భయపెట్టడం కాని చేసిన వారిపైన ఎలక్షన్ నిబంధన ప్రకారం మరియు బిఎన్ఎస్ మరియు వివిధ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొనబడతాయి. అలాగే ఎన్నికల రోజున పోలింగ్ స్టేషన్ చుట్టూ 100 మీటర్ల లోపు మరియు 200 మీటర్ల లోపు మార్కింగ్ చేయడం జరుగుతుంది,ఎవరైనా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ( 144 సి ఆర్ పి సి) సెక్షన్ ను ఉల్లంఘించిన వారిపైన కఠిన చర్యలు తీసుకొనబడతాయి అని అన్నారు. ఎలక్షన్లు సజావుగా జరగడం కోసం రౌడీ షీటర్ లను మరియు గ్రామాలలో ఇబ్బందులను సృష్టించే వ్యక్తులను బెల్ట్ షాప్ యజమానులను బైండోవర్ చేయడం జరిగింది. బైండోవర్ అయిన వ్యక్తులు ఎవరైనానిఅలజడులు,గొడవలు,గలాటలు సృష్టించిన వారి పైన కేసులు నమోదు చేసి లక్ష రూపాయలు జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుంది కాబట్టి సుమారు 200 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది,కావున మండల ప్రజలందరూ ఎన్నికలు శాంతియుతంగా సాగేతందుకు ఎన్నికల అధికారులకు,పోలీస్ అధికారులకి సహకరించాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలియజేశారు.



## పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్న ఉద్యోగులు...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలంలోని 59 మంది ఉద్యోగులు గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వినియోగించుకున్నారు, చిన్న శంకరంపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన అంగన్వాడి ఉద్యోగులు ఇతర శాఖల అధికారులు ఎన్నికల విధుల నిర్వహణకు వెళ్తుండడంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ఉద్యోగులుగా ఉన్న 59 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఇందులో అందరూ కూడా ఓటింగ్ వినియోగించుకున్నారని తెలిపారు ఎన్నికల సందర్భంగా ఈనెల 14వ తేదీన ఎన్నికల విధులు నిర్వహించనున్నందున వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు.

## “10 రోజుల కష్టానికి 3500 మాత్రమేనా!”

**-గ్రామ పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు స్వల్ప రెమ్యూనరేషన్...**
**-కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ),తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తుంగలో తొక్కిన పంచాయతీరాజ్ శాఖ...**
**-రాష్ట్రవ్యాప్తంగా మండిపడుతున్న ఉపాధ్యాయులు..**
**-తక్షణమే సవరించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్..**

**మధిర డిసెంబర్12( మన వార్త):**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి, 10 రోజుల పాటు (8 రోజుల పోలింగ్ 2 రోజుల శిక్షణ) విధులు నిర్వహించిన వేలాది మంది ఉపాధ్యాయులు, అధికారులకు స్వల్ప మొత్తం రెమ్యునరేషన్ నిర్ణయించటం ద్వారా పంచాయతీరాజ్ శాఖ తీవ్రమైన అవమానానికి గురిచేసిందని, ఈ చర్యను తెలంగాణ రాష్ట్ర యూనైటెడ్ టీచర్స్ ఫెడరేషన్, రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. నిరిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులుగా పనిచేసిన ఉద్యోగులకు ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించకుండా భిక్ష వేసినట్లు రోజుకు రెండు వందలకంటే తక్కువగా నిర్ణయించడం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. నిస్టేజ్-1 రిటర్నింగ్ అధికారి కేవలం ₹3,500 (10 రోజులకు!)నిఅసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కేవలం ₹2,200నిస్టేజ్-2 రిటర్నింగ్ అధికారి కేవలం ₹2,000నిఅదే సమయంలో ప్రతి రోజుకు సాధారణ టీఏ ం డీఏ ం ా అదనపు డీఏ చెల్లించాలని టీజీఎస్ఈసీ (లేఖ నం. 1122/ఠ+ాజుజ-జుపీ/2025, తేదీ 29-11- 2025 ద్వారా స్పష్టంగా ఆదేశించినది:నిఅయినా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి 10-12-2025 ఇచ్చిన మెమో ద్వారా ఈ మార్గదర్శకాలను తుంగలు తొక్కి, ఉపాధ్యాయులను ఘోరంగా అవమానించారు. స్టేజి 1,2 రిటర్నింగ్ అధికారుల మధ్య కూడా తీవ్రమైన వ్యత్యాసం ఉంది. ఫలితంగా గురువారం పూర్తయిన మొదటి విడత ఎన్నికల్లో పలు గ్రామ పంచాయతీల్లో ఉపాధ్యాయులు ఈ రెమ్యూనరేషన్ ను తిరస్కరించారు. కొన్ని జిల్లాల్లో ఆ రెమ్యునరేషన్ కూడా ఇవ్వలేదు. దాంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. మిగిలిన రెండు దశల ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలంటేడ.ని10-12-2025న పంచాయతీ రాజ్ శాఖ ఇచ్చిన మెమోను వెంటనే రద్దు చేయాలి!నిటీజీఎస్ఈసీ నిర్దేశించిన రేట్ల ప్రకారం పూర్తి టీఏ&డీఏ మరియు మూడో వంతు అదనపు డీఏ చెల్లించాలి!నిఇప్పటికే విధులు పూర్తి చేసిన వారికి తేడా మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు, ఇంకా పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శికి, పంచాయతీరాజ్ డైరెక్టర్ కు మెమోరాండం సమర్పించినట్లునిఅధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిని టీఎస్ యుటిఎఫ్ చావా రవి ఏ వెంకట్ తెలిపారు

## గ్యాస్ సిలిండర్ లీకై నివాస పూరిగుడిసె దగ్ధం...

**-2.5 లక్షల నగదు దగ్ధం..**
**- కట్టు బట్టలతో వీధిన పడ్డ కుటుంబం...**
**- అప్పటికప్పుడు దాతలు ఆర్థిక సహాయం..**

**నార్సింగి డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి)**గ్యాస్ సిలిండర్ లీకై నివాస పూరి గుడిసె దగ్ధం అయిన సంఘటన మండల కేంద్రంలోని బోడాయి కుంటలో జరిగింది. స్థానికులు, పోలీసులు



తెలిపిన వివరాల ప్రకారం మానేపల్లి జ్యోతి శుక్రవారం ఉదయం సుమారు 6 గం తన నివాస పూరి గుడిసెలో వంట చేస్తూ ఉండగా గ్యాస్ లీకై గుడిసెకు మంటలు అంటుకున్నాయి. పూరి గుడిసె కావడంతో మంటలు తొందరగా వ్యాపించాయి. తేరుకున్న జ్యోతి భర్త మానేపల్లి రవి, కొడుకు శివ, అత్తమ్మలను అప్రమత్తం చేసి గుడిసె నుంచి బయటకు పరుగులు తీశారు. విషయాన్ని గమనించిన చుట్టు పక్కల వారు మంటలను ఆర్పడానికి ప్రయాణిస్తూ, అగ్నిమాపక శాఖ రామాయంపేట వారికి సమాచారం అందించారు. గుడిసె కు ఒకటే చిన్న ద్వారం ఉండడం తో కాలిపోతున్న సామాన్లు బయటకు తీయడం కుదరక వెనుక వైపు గోడను పగలగొట్టి అల్మారా, ఇతర సామానులను ను బయటకు తీశారు. సకాలంలో అందరూ బయట పడడంతో అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు. కానీ, అప్పటికే ఇంటి నిర్మాణం కోసం అప్పుగా తెచ్చుకున్న 2.60 లక్షలు, అర తులం బంగారం, నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇంటి కాగితాలు ఇతర దస్తావేజులు, శివ సర్టిఫికెట్లు అగ్నికి ఆహుతి కాగా ఒకటిన్నర తులం బంగారం, 30 తులాల వెండి ఆభరణాలు కాలి పోయాయి. బోడాయి కుంట వీధులు ఇరుకుగా ఉండడం తో ఫైర్ ఇంజిన్ సంఘటనా స్థలానికి చేరుకోవడం సాధ్య పడలేదు. పక్కనే ఉన్న బోరు సహాయం తో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. మరో పక్క రైస్ మిల్లుల నుంచి ఎస్సీ వాడ వైపు పోయే దారిగుండా బోడాయి కుంటకు దారి ఉన్నా అది మట్టి రోడ్డు కావడం, ఎల్లప్పుడూ నీరు నిలిచి ఉండడం తో గుంతల మయంగా ఉండి కనీసం ద్విచక్ర వాహనం పై ప్రయాణం కూడా సాధ్యపడక పోవడం గమనార్హం. గతం లో నవతెలంగాణ లో సదరు రోడ్డు గురించి వార్త ప్రచురితం కాగా స్పందించిన నార్సింగి ఈఓ నాగభూషణం మట్టి వేయించారు. దాంతో కొద్ది రోజులు రాకపోకలకు కాస్త అనుకూలించింది. కానీ రోడ్డు కథా మళ్ళీ మొదటికే వచ్చింది. రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే తప్పని సరిగా రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిందే. ఏదైనా అత్యవసరమైతే కనీసం అంబులెన్స్ రావడానికి కూడా వీలు లేకపోవడం తో అక్కడి ప్రజలు చింతిస్తున్నారు. ఇదిలా ఉండగా బాధితులు కట్టు బట్టలతో మిగిలి పోయి రోదిస్తున్న తీరు చూపరులను కలిచి వేసింది. వారి బాధను గమనించిన కొందరు నాయకులు తమ వంతు సహాయంగా అప్పటికప్పుడు మొత్తం మీద దాదాపు అరవై వేల ఆర్థిక సహాయం తో పాటు బియ్యం అందజేశారు. నిరుపేద కుటుంబం గృహ నిర్మాణం అప్పు చేసి తెచ్చుకున్న డబ్బులు కాలి పోవడం, కట్టు బట్టలతో మిగిలిపోవడం తో కూలీ నాలీ చేసుకునే తాము అప్పు ఎలా తీర్చాలో, ఎలా బతకాలో అన్న అయోమయ స్థితిలో మిగిలిపోయారు. బాధితులకు దాతలు, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఫర్టిలైజర్ సమస్యలు, యూరియా సరఫరాపై కేంద్రాన్ని మరోసారి అప్రమత్తం చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):**రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ సమస్యలపై కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖకు మరోసారి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే సాగు సీజన్ కోసం



అవసరమైన యూరియా కేటాయింపు, రవాణా సరఫరా అంశాలపై శుక్రవారం కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖకు మరోసారి లేఖ రాసినట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొన్న ఎరువుల కొరత, సరఫరా లోపాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ (ఆర్ఎఫ్ సిఎల్) పునరుద్ధరణలో కాకా వెంకటస్వామి, డాక్టర్ వివేక్ వెంకటస్వామి కీలక పాత్ర పోషించిన విషయాన్ని మరోసారి గుర్తుచేశారు. అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ తో నేరుగా మాట్లాడి, సుమారు 10 వేల కోట్లు రుణమాఫీ చేయించుకోవడం ద్వారా ఈ ప్రాజెక్టు తిరిగి ఆపరేషన్ దిశగా సాగిందని తెలిపారు. కర్మాగారం పూర్తి సామర్థ్యంతో పనిచేయకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరానికి 13 లక్షల టన్నులు యూరియా ఉత్పత్తి చేయాల్సిన ఈ ప్లాంట్ కేవలం 9 లక్షల టన్నుల వరకు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నదని, ఇది వ్యవస్థాపక లోపం, యాజమాన్యం నిర్లక్ష్యానికి ఉదాహరణ అని అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఆర్ఎఫ్ సిఎల్ మేనేజ్మెంట్తో స్పష్టమైన చర్చలు జరిగినట్టు తెలిపారు. అదేవిధంగా, రామగుండం వంటి భారీ పారిశ్రామిక కేంద్రం ఉన్నప్పటికీ ఆ సంస్థ హెడ్ ఆఫీస్ నోయిడాలో ఉండటం అన్యాయం అని, దానిని రామగుండానికి మార్చాలని ఇప్పటికే పలు లేఖలు రాసి డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై కూడా కేంద్ర ఎరువుల మంత్రికి ప్రశ్నలు లేవనెత్తినట్లు వివరించారు. కర్మాగారం తరచూ షట్డౌన్లు, రిపేర్లు, సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటుండటం వల్ల ఉత్పత్తి తగ్గిపోవడం, ఉద్యోగావకాశాలు ప్రభావితమవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి కర్మాగారం నిరంతరం సాఫీగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖను కోరారు. ఆర్ఎఫ్ సిఎల్ పూర్తిస్థాయి విజయమే తెలంగాణ రైతులకు స్థిరమైన యూరియా సరఫరాకు మార్గం. కర్మాగారం బలోపేతం అయితేనే రైతుల కష్టాలు తగ్గుతాయని తెలిపారు.

## చేగుంట సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**- ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే ...**

**చేగుంట డిసెంబర్ 12ని( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలో చేగుంట గ్రామ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో



బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి దుంపల రమ్య డిష్ రాజ్ కు మద్దతుగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమ్య రాజుకి కేటాయించిన ఉంగరం గుర్తుకి ఓటు వేసి ఎన్నుకోవాలన్నారు. గ్రామ ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, మహిళా శక్తి కిరణం, యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి పలు అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి రమ్య డిష్ రాజ్ విజయం చేగుంట గ్రామంలో అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు. అలాగే సర్పంచ్ పదవి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వానికి ప్రతీక అని,రమ్య డిష్ రాజ్ ప్రజలకు చేరువయ్యే నాయకురాలని చెప్పారు. చేగుంట గ్రామ ప్రజలను ఉద్దేశించి బీఆర్ఎస్ అభ్యర్థి దుంపల రమ్య డిష్ రాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి దుంపల రమ్య రాజు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, అన్నం సాయి, మహమ్మద్ అలీ, గుండ్ల సంపత్, పుల బోయిన రవి, బిటిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



**మందమర్రి, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):**మండలంలో మూడో విడత రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ లు తెలిపారు. మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, జోనల్ అధికారులు, స్టేజ్ 2 అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు పాల్గొనగా, పోలింగ్ సిబ్బందికి కొండా హరిప్రసాద్, కృష్ణ లు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్, ఎంపీడీవో లు మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులు రక్షణలో భాగస్వాములు కావాలి

**-రక్షణ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి...**

**మందమర్రి, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):**సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి తెలిపారు. 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులైన సేఫ్టీ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి, కొత్తగూడెం, ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్ ప్రసాద్ ఏరియాలోని జివిటిసి ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్షణ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి మాట్లాడుతూ, అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, దీనివల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, తద్వార సంస్థకు, దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందని అన్నారు. సంస్థ మనుగడ ఉండాలి అంటే వందశాతం పనిగంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఏరియా ఎస్ఓటు జిఎం జి ఎల్ ప్రసాద్ మాట్లాడుతూ, రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుందని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. గనిలో అనుకోకుండా ప్రమాదాలకు గురి అయినప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రథమ చికిత్స గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ఫస్ట్ ఎయిడ్ మెంబెర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ సిబ్బంది రక్షణ, జాగ్రత్తల గురించి వివరిస్తూ, ఉద్యోగు లకు అర్థమయ్యే రీతిలో లఘు నాటిక అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, వి వెంకటరాజు, డివైస్ ఈఅండ్ఎం ఎండబ్ల్యూఎస్ కార్పొరేట్, వివి మధుకర్ డివైజిఎం (ఎస్ఎంఎంసి), వికె సిఎం, కొత్తగూడెం, జీవీటీసీ మేనేజర్ టి శ్రీధర్, జీవీటీసీ శిక్షకులు అశోక్, సీనియర్ అధికారులు జివిటిసి ఉద్యోగులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా బండారి సూరిబాబు



**మందమర్రి, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి):**బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా బండారి సూరిబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ఇతర అనుబంధ సంఘాల నాయకులు సూరిబాబు ను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ లు మాట్లాడుతూ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు సూరిబాబును పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. సూరిబాబు పార్టీకి చేసిన సేవలను గుర్తించి, పార్టీ అధిష్టానం ఆయనను పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిందన్నారు. ఈ సందర్భంగా బండారి సూరిబాబు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే, బాల్క సుమన్ కు, పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, పార్టీ అధిష్టానానికి, సహకరించిన పార్టీ, అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తూ, పార్టీ సూచన మేరకు పనిచేస్తానని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఈశ్వరాచారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

**–ఆత్మహత్యలు చేసుకోవద్దు. బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం...**
**– టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, డిసెంబర్ 12, మనవార్త :** ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరచారి కుటుంబానికి 5 లక్షల నిఎక్స్ గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం. నష్టపరిహారం చెక్ ను కుటుంబానికి అందజేసిన మహేష్ కుమార్ గౌడ్, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈశ్వరచారి ఆత్మహత్య అత్యంత దురదృష్టకరమని, ఏ ఒక్కరు ఆత్మహత్య చేసుకోవద్దని, ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని అన్నారు. బీసి రిజర్వేషన్లు కోసం కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. ఎవ్వరు అధైర్యపడొద్దని, బిసి రిజర్వేషన్లు సాదించుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్టలోని ఈశ్వరచారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్ ను అందజేశారు. దీనితోపాటు కుటుంబం లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని చెప్పారు. బిసి సమాజం రిజర్వేషన్లు సాధన కోసం కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డా.వినయ్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, నూతి శ్రీకాంత్, మెట్టు సాయి, బీసి సంఘం నాయకులు గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## వరుసగా రెండోరోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు



**ముంబయి డిసెంబర్ 12 :** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం వరుసగా రెండో సెషన్‌లోనూ లాభాలతోనే ట్రేడింగ్‌ను ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, ముఖ్యంగా మెటల్ రంగంలో కొనుగోళ్లు పెరగడం సూచీలను బలపరిచాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చలు భారత్ అమెరికా వాణిజ్య చర్చలకు అనుకూలంగా మారడంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం మరింత పెరిగింది. సెన్సెక్స్ 85,051.03 పాయింట్ల వద్ద ప్రారంభమై కొన్ని సందర్భాల్లో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా చివరకు పటిష్టంగా ముగిసింది. ఇంట్రాడేలో 84,956.74 కనిష్టాన్ని తాకిన సూచీ, 85,320.82 గరిష్ఠాన్ని చేరి, చివరకు 449.52 పాయింట్లు లాభపడి 85,267.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా అదే ధోరణిని అనుసరించి 148.40 పాయింట్లు పెరిగి 26,046.95 వద్ద ముగిసింది. మెటల్ రంగం ఈరోజు స్టార్‌గా నిలిచింది. టాటా స్టీల్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, మారుతి సుజుకి, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ వంటి కీలక కంపెనీలు బలమైన లాభాలను నమోదు చేశాయి. మరోవైపు రేమాండ్స్ లైఫ్, డీసీఎం శ్రీరామ్, కెఫిన్ టెక్, హెచ్‌యూఎల్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, పవర్ గ్రిడ్, ఐటీసీ అమ్మకాల ఒత్తిడితో వెనుకబడ్డాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్ సూచీ 2.63 శాతం బలమైన పెరుగుదల చూపింది. రియాల్టీ, వినియోగ వస్తువులు, చమురు వాయువు రంగాలు కూడా మంచి లాభాలను నమోదు చేశాయి. ఎఫ్ఎంసీజీ, మీడియా రంగాలు మాత్రం దిగువకు జారాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలూ పాజిటివ్‌గానే ముగిశాయి. ఇదిలాఉంటే, దేశవ్యాప్తంగా వెండి ధరలు చరిత్రలోనే తొలిసారిగా కిలోకు రూ. 2 లక్షల మార్కును దాటాయి. గ్లోబల్ మార్కెట్లలో వెండి ధరలు ఈ ఏడాదిలోనే దాదాపు 130 శాతం పెరగడం గమనార్హం. బులియన్ మార్కెట్‌లో వచ్చిన ఈ కదలికలు పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వాణిజ్య చర్చలు, అంతర్జాతీయ మార్కెట్ల పనితీరు, మెటల్ ధరల దిశను బట్టి వచ్చే వారం మార్కెట్లలో మరింత చురుకుదనం కనిపించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## నిత్యాన్నదాన వితరణ కు మూడేండ్లు పూర్తి...

- వెల్లి విరిసిన దాతల ఉదారత...
- నిరుపేదల ఆకలి తీర్చుతున్నారు...
- ప్రతి రోజు ఉదయం 11 గంటలకు వితరణ..
- అన్నం పెట్టి పుణ్యం కట్టుకుంటున్నారు...





**జమ్మికుంట, డిసెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** పేదల కోసం చేయూతనిచ్చేందుకు జమ్మికుంట శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి నిత్యాన్నదాన కార్యక్రమం గత 2022 డిసెంబర్ 12న చేపట్టిన నిత్యాన్నదానం దాతల చేయూత భక్తుల సహకారంతో మూడేళ్లుగా కొనసాగుతుంది. నిఎంత ఆస్తి వున్నా పట్టెడు అన్నం ముందు బలాదూర్. ఆకలితో అలమటించే అన్నార్థుల ఆకలి తీర్చాలి అనే ఉద్దేశంతో అన్నపూర్ణ సేవా సమితి పదేళ్లుగా వారానికి ఓ రోజు ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని శ్రీకారం చేపట్టగా సేవా సమితి నిర్వాహకులకు వచ్చిన ఆలోచనతో 2022 డిసెంబర్ 12న నిత్య అన్నధానానికి నిశ్రీ కారం చుట్టారు. ఆధ్యాత్మికతతో పాటు పేదలకు చేయూతను ఇస్తున్నారు. ప్రతిరోజు 150 నుంచి 200 మంది పేదలకు స్థానిక నిరుపేద కార్మికులకు అభాగ్యులకు అన్నదానం చేస్తున్నారు. సేవా సమితి నిర్వాహకులతో చేయూత పాటు, భక్తుల జన్మదినం, వివాహ వేడుకలు, వర్ధంతి స్మారక దినోత్సవ సందర్భంగా ఆయా కుటుంబీకులు అన్నదానానికి చేయూతనిస్తున్నారు. వారి సేవ, దాతృతవాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. అన్నపూర్ణ సేవా సమితి కరోనా సమయంలోను అనాధలకు, పేదలకు చేయుతనిచ్చారు. 60 రోజులపాటు పేదలకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులకు అన్నదానం చేశారు. నిత్యాన్నదానం కోసం దాతల సహకారంతో ప్రత్యేక వంటగదిని నిర్మించారు. మంచినీటి సౌకర్యం కల్పించారు. భక్తుల చేయుతతో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తుండగా ప్రజాప్రతినిధులు నియోజకవర్గ, స్థానిక ప్రతినిధులు అభినందిస్తున్నారు. **దేవాలయం స్థల స్థాపికులు..** అన్నపూర్ణ సేవాసమితి కమిటీ రెండు సంవత్సరాల క్రితం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో నిత్య అన్నదానం చేయడానికి అనుమతి కోరారని తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, నిరుపేదల ఆకలి తీరుస్తున్న అన్నపూర్ణ సేవా సమితికి ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి సహకారాలు కావాలన్నా మా సహాయసహకారాలు అశీదిస్తామని చెప్పారు. **సమితి సభ్యులు..** ఆకలితో అలమటించే నిరుపేదల కడుపునిండా అన్నం పెట్టి వారి ఆకలి తీర్చుతుండటం ఆనందంగా వుందని సేవా సమితి సభ్యులు చెపుతున్నారు. నిదాతల సహకారంతో నిత్యాన్నదానం చేస్తూనే వుంటామని తెలిపారు. నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తవడంతో సంతోషం వ్యక్తం చేశారు. **నిరుపేదలు..** అన్నం పరబ్రహ్మ స్వరూపం, ఆకలితో పస్తులుండే మాకు రోజు అన్నం పెట్టి మా ఆకలి తీర్చుతున్న సమితి సభ్యులకు జీవితాంతం రుణపడి ఉంటామని నిరుపేదలు అన్నారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా సమయానికి ఆహారం అందించడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. నిత్యాన్నదానం నిర్వహిస్తున్న సమితి, అన్నదాతలు ఆయురారోగ్యాలతో నిడు నూరేళ్ళు చల్లగా వుండాలని భగవంతున్ని వేడుకుంటున్నారు.





## యూపీ-ఐ మోసాల బారిన పడకుండా

# జాగ్రత్తలు




**హైదరాబాద్ డిసెంబర్ 12 :**యూపీ-ఐను వాడే వారి సంఖ్య దేశంలో రోజురోజుకీ పెరుగుతోంది. లావాదేవీలు వేగంగా పూర్తికావడమే దీని ప్రధాన ఆకర్షణ. కానీ ఇదే వేగం మోసగాళ్లకు కూడా ఆయుధంగా మారుతోంది. ఒక చిన్న అజాగ్రత్తతోనే మీ ఖాతా క్షణాల్లో ఖాళీ కావొచ్చు. అందుకే కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని టెక్ నిపుణులు సూచిస్తున్నారు. యూపీ-ఐ వాడేటప్పుడు పెద్ద మొత్తం ఉండే ఖాతాను నేరుగా దీనికి అనుసంధానం చేయకూడదు. వేరు ఖాతా ఏర్పాటు చేసి అందులో తక్కువ మొత్తమే ఉంచాలి. పలువురు బ్యాంకులు యాప్‌లో లావాదేవీ పరిమితి నిర్ణయించే సదుపాయం ఇస్తున్నాయి. దీన్ని సెట్ చేస్తే అనుకోని మోసం జరిగినా నష్టం తగ్గుతుంది. నిడబ్బు పంపే ముందు పేరును రెండుసార్లు తనిఖీ చేయాలి. స్కాన్ చేసిన గుర్తుపై చూపే సందేశాన్ని కూడా జాగ్రత్తగా చదవాలి. మోసగాళ్లు సాధారణంగా త్వరగా చెల్లించమని ఒత్తిడి చేస్తారు. అలాంటి సందేశాలు వస్తే వెంటనే నమ్మకూడదు. ఇంట్లో వారందరికీ, ముఖ్యంగా వయోజనులకు ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా చెప్పాలి. వారు డిజిటల్ మోసాలకు సులభంగా గురయ్యే అవకాశం ఉంది. వారి ఖాతాల్లో తక్కువ లావాదేవీ పరిమితులు పెట్టాలి. ధృవీకరణ లేకుండా ఎలాంటి చెల్లింపులు చేయొద్దని వారికి స్పష్టంగా చెప్పాలి. ఉపయోగంలో లేని బ్యాంకింగ్ ఎంపికలను యాప్‌లోనే నిలిపివేయాలి. విశ్వసనీయులకైనా యూపీ-ఐ రహస్య సంఖ్య ఇవ్వకూడదు. ఫోన్‌ను మరమ్మతుల కోసం బయటికి ఇచ్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. రహస్య సంఖ్య బయటపడితే ఖాతా కొద్ది క్షణాల్లో ఖాళీ అయిపోవచ్చు. ఏదైనా యాప్ లేదా వెబ్‌సైట్‌లో రహస్య సంఖ్య నమోదు చేసే సమయంలో చుట్టుపక్కల వారు చూడకుండా జాగ్రత్తపడాలి. అనుమానాస్పద లింకులపై నొక్కితే దుష్ట సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ అయ్యి మీ ఆర్థిక వివరాలన్నీ బయటకు పోవచ్చు. కాబట్టి లింకులు తెరవడానికి ముందుగా వాటి మూలాన్ని తప్పక గుర్తించాలి. యూపీ-ఐ వాడకం ఎంత సులభమో, భద్రత విషయంలో అంతే జాగ్రత్త అవసరం అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పుచ్చకాయ నిల్వ ఉంచితే ప్రమాదమా?



పుచ్చకాయ.. ప్రస్తుతం రోడ్డు మీద వెళ్తున్న షాపింగ్ చేస్తున్న ఇంటి దగ్గర ఉన్న ఇలా ఎక్కడ ఉన్నా కళ్ళ ముందు కనిపించే పండు. వేసవికాలం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరి కన్ను పుచ్చకాయ పైన పడుతుంది. ఇక ఈ పండులో అటు 90% నీరు ఉంటుంది. దీంతో మండు టెండల నుంచి ఇక ఈ పండు తినడం ద్వారా ఉపశమనం పొందాలని అందరూ అనుకుంటూ ఉంటారు. అయితే ఇందులో విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి తో పాటు క్లోరిన్, బీటా కెరొటీన్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు కూడా చాలానే ఉంటాయి ఇక ఇవన్నీ ఎండ తాపం నుంచి రక్షణ కల్పిస్తూ ఉంటాయి అన్న విషయం తెలిసిందే. అంతేకాకుండా తరచూ ఎండల్లో తిరుగుతూ ఉండేవారు ఇక పుచ్చకాయ తినడం వల్ల డిహైడ్రేషన్ బారి నుంచి తప్పించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఎందుకంటే వడదెబ్బ తగలకుండా ఈ పండు అటు శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేస్తూ ఉంటుంది అని చెప్పాలి. అంతేకాకుండా ఇక ఎండాకాలంలో వచ్చే ఎన్నో చర్మ రోగాలు కూడా పుచ్చకాయ తినడం వల్ల తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. దీంతో సామాన్యుల నుంచి సంపన్నుల వరకు అందరికీ అందుబాటు ధరలో ఉండే ఈ పుచ్చకాయను కొనుగోలు చేసి ప్రతిరోజు తినడం ఒక అలవాటుగా మార్చుకుంటూ ఉంటారు ప్రతి ఒక్కరు. అయితే తరచూ మార్కెట్ కు వెళ్లి ఎందుకు పుచ్చకాయ కొనడం అని భావించి.. కొంతమంది ఇక పుచ్చకాయను కొనుగోలు చేసి ఇంట్లో ఫ్రిడ్జ్ లో భద్రపరుచుకుని తినడం చేస్తూ ఉంటారు. పుచ్చకాయ పెద్ద ఆకారంలో ఉంటుంది కాబట్టి కుటుంబ సభ్యులందరూ తిన్న కూడా ఇంకా మిగిలి ఉంటుంది. దీంతో దానిని ఫ్రిడ్జ్ లో భద్రపరచడం చేస్తూ ఉంటారు. ఇలా చేస్తే ప్రమాదంలో పడినట్లే అని హెచ్చరిస్తున్నారు నిపుణులు ఫ్రిడ్జ్ లో పుచ్చకాయను భద్రపరచడం వల్ల అందులోని పోషకాలు నశించే అవకాశం ఉంటుంది. 90 శాతం నీరు కలిగిన పుచ్చకాయని ఫ్రిడ్జ్ లో పెడితే అందులోని శీతల ఉష్ణోగ్రత పండు పై ప్రభావం చూపే అవకాశం ఉంటుందట. ఇక కట్ చేసిన పుచ్చకాయలో వేగంగా బ్యాక్టీరియా ఏర్పడుతుందని నిపుణులు అంటున్నారు. అలా బ్యాక్టీరియా ఏర్పడిన పండు తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం కూడా ఉంటుందట. అందుకే ఇక పుచ్చకాయను ఎక్కువ రోజులు నిలువ ఉంచకుండా త్వరగా తినేయడం మంచిది అని చెబుతున్నారు నిపుణులు.

# మొలకెత్తిన శనగల్ని తినడం వల్లనిఈ సమస్యలన్నీ పరార్..!




పూర్వపు రోజుల నుంచి ఇప్పటి వరకు పప్పు ధాన్యాలకు ప్రత్యేకమైన స్థానం ఉన్నది.. ఇందు లో ముఖ్యంగా శనగలు ఆరోగ్యానికి చాలా మంచి చేస్తాయి.. నల్ల శనగలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి..అయితే శనగలను నానబెట్టి మరి ఉడికించిన తర్వాత తినడం వల్ల ఇందులో ఉండేటువంటి మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలతో పాటు విటమిన్స్, మాంగనీస్, మినరల్స్ వంటివి పుష్కలంగా లభిస్తాయి.. అందుకే ఈ శనగలను తినడం వల్ల చాలా లాభాలను కలిగి ఉన్నాయి. షుగర్ ఉన్నవారికి మొలకెత్తిన శనగలు తినడం వల్ల ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు గ్లైసోమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది.. దీంతో బ్లడ్ షుగర్ లెవెల్స్ కూడా కంట్రోల్ లో ఉంచేలా చేస్తాయి. ఇమ్యూనిటీని పెంచడానికి ఈ మొలకెత్తిన శనగలు ఉపయోగపడతాయి.. వీటిని తీసుకోవడం వల్ల ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ పెద్ద ప్రేమ ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని సైతం తగ్గిస్తాయి. చర్మ సమస్యలతో ఇబ్బంది పడే వారికి ఈ మొలకెత్తిన శనగలు చాలా ఉపయోగపడతాయి.. ఇందులో మాంగనీసం ఉండడం వల్ల ముడతలు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరం చేస్తాయి. ఈ శనగలను మొలకెత్తిన తర్వాత మనం జ్యూస్ గా చేసుకొని తినడం వల్ల మంచి లాభాలు ఉంటాయి..నిశనగలను ఉడికించిన తర్వాత.. కాస్త నిమ్మరసం ఉల్లిపాయ ముక్కలను ఉప్పు కారం వేసుకుని తినడం వల్ల చాలా టేస్టీగా ఉంటాయి.. రోజుకి కొన్ని గుప్పెడు శనగలను తినడం వల్ల చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుతాయి. శనగలు తినడం వల్ల హైబీపీ తగ్గడంతో పాటు గుండె జబ్బులు రాకుండా చేస్తాయి..సెనగలను పొట్టుతో ఉన్న శనగలను తినడం వల్ల చాలా మంచిది.. అయితే వీటిని అధికంగా తింటే మాత్రం కడుపు ఉబ్బరంగా కనిపిస్తుంది. అందుకే తక్కువ మోతాదులలో వీటిని తినడం మరింత మంచిది.

# రాగులతో చేసిన పదార్థాలు తింటున్నారా!



సమ్మర్ పూర్తిగా రాకముందే ఎండలు భగ్గుమంటున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఈ ఏడాది మార్చిలోనే భానుడి భగభగలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉక్కపోతతో పాటు వడదెబ్బతో బాధపడుతున్నారు. ఈ ఎండ కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కొన్నిసార్లు ప్రాణాలు కోల్పోవడం కూడా సంభవిస్తుంది. ముఖ్యంగా ఊబకాయం, హైబీపీ, డీహైడ్రేషన్, వంటి సమస్యలు ఉన్నవారికి ఈ ఎండ వల్ల ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో చాలామంది శరీరాన్ని చల్లపరుచుకునేందుకు పలు పానీయాలను సేవిస్తుంటారు. ముఖ్యంగా చాలా మంది రాగి జావ ఆరోగ్యానికి మంచిదని ప్రాధాన్యతను ఇస్తుంటారు. అయితే రాగి జావ లోని పోషకాలు ఆరోగ్యానికి ప్రయోజనాలను కలిగిస్తాయని అందరికీ తెలిసిన విషయమే. ఇందులో ప్రోటీన్స్, ఫైబర్, కాల్షియం, పొటాషియం, పుష్కలంగా ఉండి మంచి ఫలితాలను అందిస్తాయి. అయితే రాగులతో చేసిన పదార్థాల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లిమూత్రపిండాల్లో రాళ్ల తో బాధపడేవారు రాగులను తినకూడదు. ఇది శరీరంలో ఆక్సాలిక్ యాసిడ్‌ను పెంచి సమస్యను తీవ్రతరం చేస్తుంది. అలాగే థైరాయిడ్ వ్యాధితో బాధపడేవారు రాగులతో చేసినవి తినడం హానికరం. రాగులు థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. జీర్ణశయ సమస్యలు ఉన్నవారు, వాపు, అజీర్తి, ఆకలి లేకపోవడం వంటి సమస్యలు ఉన్నవారు రాగులకు దూరంగా ఉండటం మంచిది. రాగులను అధికంగా తీసుకోవడం వల్ల డయేరియా, గ్యాస్ వంటివి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. రాగితో చేసే వీటిలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం ఉన్నవారు వీటిని తీసుకోకుండా ఉండడం ఆరోగ్యానికి మేలు. ముఖ్యంగా కొందరు అనోరెక్సియా తో బాధపడుతున్న వారు (ఆకలి లేకపోవడం) రాగులను తినడం అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే రాగులతో చేసినవి తింటే ఎక్కువ సేపు ఆకలిని కలిగించదు. ముఖ్యంగా బరువు పెరగాలనుకొనే వారు రాగులను తినకుండా ఉండటం మంచిది.

# ముక్కుతోనే ఎందుకు ఊపిరి పీల్చుకోవాలి?




సాధారణంగా మనిషి చేసే చర్యలను బట్టి తాను ఆరోగ్యంగా ఉన్నాడా లేదా అన్న విషయాలను తెలుసుకోవచ్చు. అలాగే ఊపిరి పీల్చుకునే విధానాన్ని బట్టి కూడా ఆరోగ్యంగా ఉన్నారా లేదా అనారోగ్యంగా ఉన్నారా తెలుసుకోవచ్చు. సాధారణంగా ప్రతిఒక్కరూ ముక్కు ద్వారా శ్వాస తీసుకుంటారు. అప్పుడప్పుడు కొంతమంది నోటి ద్వారా కూడా శ్వాస తీసుకునేవారు ఉన్నారు. అయితే ఇటీవలి పరిశోధనలో తెలిపిన అధ్యయనాల్లో 61 శాతం మంది ప్రజలు నోటి ద్వారా శ్వాస తీసుకుంటారని తెలిపారు. నోటి ద్వారా శ్వాస తీసుకోవడం సాధారణమే అయినప్పటికీ ముక్కు ద్వారా శ్వాస తీసుకోవాలని పెద్దలు, ఆరోగ్య నిపుణులు చెప్పడం చాలా సార్లు వినే ఉంటాం. మరి ఈ విషయాల పై అధ్యయనాలు ఎలాంటి నిజాలను బయటపెడుతున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. శ్వాసకోశ వ్యవస్థ ముక్కు, నోటి నుండి మొదలవుతుంది. ఇది శ్వాసనాళాల ద్వారా, ఊపిరితిత్తుల ద్వారా కలుస్తుంది. ఇది శరీరంలో ఆక్సిజన్ ప్రవాహాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. ముక్కు, నోరు శ్వాస తీసుకోవడానికి రెండు మార్గాలుగా ఉపయోగపడతాయి. అయితే ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ, రెగ్యులేటరీ, ఇంటిగ్రేటెడ్, కంపారిటివ్ ఫిజియాలజీలో ప్రచురించిన ఒక పరిశోధన ప్రకారం శ్వాస విధానం అనేది రక్తపోటు, హృదయ స్పందన రేటును ప్రభావితం చేస్తుందని వెల్లడైంది. నోటి ద్వారా కాకుండా ముక్కు ద్వారా శ్వాస తీసుకుంటే రక్తపోటు అదుపులో ఉండి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని ఈ పరిశోధనలో తేలింది. ఈ అధ్యయనం చేసేందుకు 20 మంది ఆరోగ్యవంతులైన యువకులను తీసుకున్నారు. వారు విశ్రాంతి తీసుకునేటప్పుడు, వ్యాయామం చేసేటప్పుడు వారి ముక్కు లేదా నోటి ద్వారా మాత్రమే శ్వాస తీసుకోవాలని తెలిపారు. ఈ పరిశోధనలో ప్రతి సెషన్‌లో ప్రజల రక్తపోటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయి, హృదయ స్పందన రేటును కొలిచారు. ప్రజలు విశ్రాంతి తీసుకునేటప్పుడు వారి ముక్కు ద్వారా ఊపిరి పీల్చుకుంటే వారి రక్తపోటు తక్కువగా ఉండి, హృదయ స్పందన రేటు కూడా మెరుగుపడుతుందని తెలిసిందన్నారు. విశ్రాంతి సమయంలో ముక్కు ద్వారా శ్వాస తీసుకునేటప్పుడు నాడీ వ్యవస్థ చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. ఎక్కువగా ప్రజలు ఏదైనా బరువులు ఎత్తినప్పుడు, మెట్లు ఎక్కినప్పుడు, పరిగెత్తినప్పుడు లేదా వ్యాయామం చేసినప్పుడు నోటి ద్వారా శ్వాస తీసుకోవడం ప్రారంభిస్తారు. ఎందుకంటే ఆ సమయంలో గుండె చప్పుడు వేగంగా మారుతుంది. అందువల్ల నోటి ద్వారా శ్వాస తీసుకోవడం చాలా సాధారణం. కానీ వర్కవుట్స్ చేసేటప్పుడు కూడా ముక్కు ద్వారా మాత్రమే శ్వాస తీసుకోవాలని చెబుతారు. వ్యాయామం చేసేటప్పుడు ముక్కు లేదా నోటి ద్వారా శ్వాస తీసుకోవడంలో తేడా ఉండదని అధ్యయనాలు చెబుతున్నాయి.

## బోల్డ్, వినోదంతో మెరిసిన '3 రోజెస్ సీజన్ 2' ట్రైలర్




**హైదరాబాద్ డిసెంబర్ 12** : తెలుగు ఓటీటీ వేదికలో హిట్‌గా నిలిచిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు కొత్త సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. సీజన్ 2 ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రలు పోషించగా, ఈసారి ఇషా రెబ్బాతో కలిసి రాశీ సింగ్, కుషిత కల్లపువారు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు.నిట్రైలర్ పూర్తి బోల్డ్, ఫన్ ట్రీట్‌తో సాగిపోగా, ముగ్గురు పాత్రలు తమ జీవితాల్లో ఎదురయ్యే సంఘటనలను, ప్రేమ□వివాహాలపై వారి ఆలోచనలను, మహిళల స్వతంత్రతను వినోదాత్మకంగా చూపించారు. కామెడీ రంగంలో వైవా హర్ష, సత్యలు అదనపు రంగులు అద్దారు.నిఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కరవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా వేదికలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే వైరల్ అవుతున్న ట్రైలర్ ఈసారి సీజన్ మరింత ఎంటర్‌టైన్‌మెంట్‌తో రానుందనే భావనను స్పష్టంగా చూపించింది.

## 16 ఏళ్లకే ఇండస్ట్రీ హిట్...



**ముంబై డిసెంబర్ 12** : బాలీవుడ్‌లో 90వ దశకంలో ఒక ఊపు ఊపేసిన హీరోయిన్ పేరు రాగేశ్వరి లూంబా. ఉత్తరాది బ్యూటీ అయిన ఆమె, కేవలం 16 ఏళ్ల వయసులోనే సినీ పరిశ్రమలో అడుగు పెట్టి తొలి సినిమాతోనే ఇండస్ట్రీ హిట్ అందుకుంది. అన్యపాండే తండ్రి చంకీ పాండే హీరోగా నటించిన 'అంఖేన్' చిత్రంతో రాగేశ్వరి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లు సాధించి, ఆ ఏడాది అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ ఒక్క సినిమాతోనే రాగేశ్వరి స్టార్‌డమ్ అంత వేగంగా పెరిగింది అన్నది అప్పటి బాలీవుడ్ మాట్లాడుకున్న విషయం.నితర్వాత ఆమె నటించిన 'మై ఖిలాడీ తూ అనారీ' సినిమా కూడా సూపర్ హిట్ అయ్యింది. సైఫ్ అలీఖాన్ ప్రేయసిగా, అక్షయ్ కుమార్ చెల్లెలిగా ఆమె చేసిన పాత్ర ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.నిఅయితే ఇంత పెద్ద పాపులారిటీ ఉన్న సమయంలోనే ఆమె కెరీర్‌కు అకస్మాత్తుగా పెద్ద బ్రేక్ పడింది.ని2000 సంవత్సరం ఆమె జీవితాన్ని తారుమారు చేసింది.నిరాగేశ్వరి పక్షవాతం బారినపడింది. ఆమె ఎడమ భాగం పూర్తిగా పనిచేయకుండా పోయింది. మాట్లాడటం, కదలడం, పాటలు పాడటం అన్నీ కష్టమయ్యాయి. నిఇండస్ట్రీలో తక్కువ సమయంలోనే మెరిసి, ఒక్క ఆరోగ్య సమస్యతో కెరీర్ వదిలేయాల్సివచ్చిన రాగేశ్వరి కథ ఈ తరానికి కూడా స్ఫూర్తినిస్తుంది.

## వివాదాస్పదం అవుతున్న రవీంద్ర జడేజా భార్య వ్యాఖ్యలు



**ద్వారక డిసెంబర్ 12** : టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ విద్యాశాఖ మంత్రి రివాబా జడేజా చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ద్వారకలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, జట్టు క్రికెటర్లలో చెడు అలవాట్లు ఉన్నవారూ ఉన్నారని, అయితే తన భర్త మాత్రం మంచి వ్యక్తి అని ఆమె పేర్కొనడం వివాదాన్ని రేపింది.నిరవీంద్ర జడేజా ఎన్నో సంవత్సరాలుగా విదేశాల్లో మ్యాచ్‌ల కోసం ప్రయాణిస్తూనే ఉన్నారని, అయినా ఏ దురాచారానికీ లోను కాకుండా తన బాధ్యత ఏంటో తెలిసిన మనిషి అని రివాబా ప్రశంసించింది. కానీ అదే సందర్భంలో, జట్టులోని కొంతమంది ఆటగాళ్లకు చెడు అలవాట్లు ఉన్నప్పటికీ, వాటిపై ఎలాంటి నియంత్రణ లేదని ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులు, క్రికెట్ వర్గాల్లో అసహనాన్ని రేపాయి.నిప్లేయర్లను ఒక్క కోవలో పెట్టి విమర్శించడం సరికాదని, రవీంద్ర జడేజాను మెచ్చుకునే క్రమంలో మిగతా ఆటగాళ్లను నీరసపర్చేలా మాట్లాడటం తగదని విమర్శకులు అంటున్నారు. రివాబా వ్యాఖ్యలు బయటకు వచ్చిన వెంటనే సామాజిక మాధ్యమాల్లో పెద్ద చర్చ మొదలైంది.నిప్రస్తుతం రవీంద్ర జడేజా టెస్టులు, వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. టీ20లకు దూరంగా ఉండగా, వచ్చే ఐపీఎల్ సీజన్ నుంచి జట్టును మార్చబోతున్నాడు. చెన్నై జట్టుకు వీడ్కోలు పలికి, రాజస్థాన్ జట్టుకు ఆడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## అఖండ 2 నిర్మాతలకు పెద్ద ఊరట...



**హైదరాబాద్ డిసెంబర్ 12** : నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ 2: తాండవం' చిత్రానికి సంబంధించిన టికెట్ ధరల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను సింగిల్ బెంచ్ నిలిపివేయడంతో ఏర్పడిన అనిశ్చితి తొలగింది. తాజా పరిణామంగా, నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.నిప్రభుత్వం టికెట్ ధరలను పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను గురువారం సింగిల్ బెంచ్ రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే ఈ రోజు జరగాల్సిన ప్రీమియర్ షోలు కూడా నిలిపివేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయంతో చిత్రబృందం భారీ ఇబ్బందుల్లో పడింది. వెంటనే నిర్మాతలు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా, వారి వాదనలు పరిశీలించిన కోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై ఈ నెల 14 వరకు స్టే విధించింది.నిఅర్థం ఏమిటంటేడనిటికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోల నిర్వహణపై ఏర్పడిన అడ్డంకులు తాత్కాలికంగా తొలగిపోయాయి. 'అఖండ 2' టీమ్ ఊపిరి పీల్చుకుంది. అలాగే కేసు తదుపరి విచారణను డిసెంబర్ 15కి కోర్టు వాయిదా వేసింది.నితాత్కాలిక ఉపశమనం లభించిన ఈ నిర్ణయంతో చిత్రం విడుదల కార్యక్రమాలు మళ్లీ సజావుగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

## సూర్య, శుభ్‌మన్ ఫామ్‌పై ఆందోళనలే



**ముల్లాన్‌పూర్ డిసెంబర్ 12** : దక్షిణాఫ్రికాతో ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో భారత్ 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ పరాజయంతో పాటు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఉపసారథి శుభ్‌మన్ గిల్ వరుస వైఫల్యాలు క్రికెట్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. కీలక ప్రపంచకప్ సమీపిస్తున్న తరుణంలో ఇద్దరూ ఫామ్‌లో లేకపోవడం అభిమానుల్లో, విశ్లేషకుల్లో ప్రశ్నలు రేపుతోంది.నిఅయితే టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ మాత్రం ఈ విమర్శలను ఖండించారు. రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యారని పెద్దగా అర్థం చేసుకోవడం తప్పని, ఇద్దరి సామర్థ్యం జట్టుకు బాగా తెలిసిన విషయమేనని, త్వరలోనే రాణిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.నిమొదటి మ్యాచ్‌లో పవర్ ప్లేలోనే దాడి చేయాలనే జట్టు ఆలోచన వల్ల గిల్ రిస్క్ తీసుకున్నాడని, పిచ్ కూడా సహకరించలేదని డోస్చేట్ తెలిపారు. రెండో మ్యాచ్‌లో లుంగి నాగిడి వేసిన అద్భుత బంతిని గిల్ ఎదుర్కోలేకపోవడం సహజమేనని ఆయన చెప్పాడు. ఫామ్‌లో లేనివాళ్లకు అలాంటి బంతులు మరింత ప్రమాదకరమవుతాయని కూడా అన్నారు.నిసూర్యకుమార్‌పై కూడా ఆయన పూర్తి నమ్మకం వ్యక్తం చేశారు. ఐపీఎల్ వంటి కఠిన వేదికల్లో ఇద్దరూ ఏళ్ల తరబడి 700□800 పరుగులు సతతంగా చేయడం వారి ప్రతిభకు నిదర్శనమని గుర్తు చేశారు. నెంబర్ మూడు స్థానంలో వచ్చే ఆటగాడిపై ఒత్తిడి సహజమని, సూర్య క్లాస్ గురించి ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు.నిఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్సీ బాధ్యతలు గిల్‌పై కొంత మానసిక ఒత్తిడిని పెంచి ఉండవచ్చని డోస్చేట్ అంగీకరించారు. ఆ బాధ్యతల ప్రభావం టీ20ల్లో అతడి సహజ ఆటతీరును అడ్డుకొని ఉండొచ్చని తెలిపారు. స్వేచ్ఛగా ఆడే ధైర్యాన్ని తిరిగి పొందాల్సిన అవసరం ఉందని సూచించారు.ని2024 ప్రపంచకప్ తర్వాత సూర్య 26 ఇన్నింగ్స్‌ల్లో 431 పరుగులు మాత్రమే చేయడం, 2025లో జట్టులోకి తిరిగి వచ్చిన గిల్ 14 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 263 పరుగులు చేయడం గణాంకాలు ఆందోళనకరంగానే ఉన్నా, ఇద్దరి నైపుణ్యం, సామర్థ్యం దృష్ట్యా పెద్దగా భయపడాల్సిన పనిలేదని కోచ్ స్పష్టం చేశారు.నిజట్టు ప్రణాళిక సక్రమంగా సాగుతున్నదనీ, సరైన సమయంలో ఈ ఇద్దరూ తమ బ్యాట్‌తో సమాధానం చెబుతారనీ డోస్చేట్ ధీమా వ్యక్తం చేశారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com